PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 176 | 01 గురువారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం...



- విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం
- 120 ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 26,401 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ




తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసనట్లు చెఎంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివి న్యాయం చేసేందుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పట పట్టాలు పంపిణీ చేశామని, వాటి విలువ సుమారు రూ.52,000 కోట్లు ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు.మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏసీ బస్సులను కూడా కొనుగోలు చేసి వాటిలోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.




# ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..

## దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు

ఢిల్లీలో ఇండియా కూటమి కీలక సమావేశం

సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్

అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్తంగా 'సేవ్ డెమోక్రసీ' మార్చ్‌లకు పిలుపు

కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరును నిరసిస్తూ 'ఇండియా' విపక్ష కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలని కూటమి డిమాండ్ చేసింది. ఢిల్లీలో ఈరోజు జరిగిన సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ...

## మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!

జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి

కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలని పిలుపు

సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణనేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్యగ్యారెంటీ పథకాలు ఉచితాలు కావన్న డిప్యూటీ సీఎంవైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



# క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు..

## ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు

- ➢20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- ➢డీఎస్సీపై ఆరోపణలను కొట్టివేసిన లోకేశ్
- ➢అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు ప్రస్తావన
- ➢ఎట్టుబడులకు 3ఎస్ విధానం అనుసరిస్తున్నామని వివరణ



యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్--2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియిలి లక్ష్యంయువత తమను అడుగుతున్నది ఒకని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మారుస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు:స్తేన్నామని లోకేశ్ చెప్పారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులకు తెలియజేయడం, ప్రభుత్వాలు మారినా విధానాల్లో స్థిరత్వం ఉండేలా చూడటం తమ విధానమన్నారు. వ్యవసాయం నుంచి క్వాంటమ్ వరకు 23 క్లస్టర్లలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.



యూపీ పోలీసులను రద్దు చేసి.

## అన్ని కేసులు సీబీఐకి అప్పగిస్తాం: సుప్రీంకోర్టు ఆగ్రహం

యూపీ పోలీసుల దర్యాప్తు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం నిందితుడు దొరికినా గుర్తుతెలియని వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదుపై ప్రశ్నలుసంబంధిత అధికారి వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం ఉత్తరప్రదేశ్ పోలీసుల దర్యాప్తు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అవసరమైతే యూపీ పోలీసు విభాగాన్నే రద్దు చేసి, రాష్ట్రంలోని అన్ని కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక క్రిమినల్ కేసులో పోలీసులు అనుసరిస్తున్న పక్షపాత వైఖరిని గమనించిన న్యాయస్థానం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది.

# బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'..

జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు

వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు

కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు



రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రిఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మలఅజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రివైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు.

## నా ఆస్తులు రూ.1,400 కోట్లు,

# అన్నీ చట్టబద్ధమే..!

- కేంద్ర మంత్రి కుమారస్వామికి డీకే కౌంటర్
- నిరాశతో తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- సీఎంగా ఉన్నప్పుడు నైస్ ప్రాజెక్టుపై మౌనంగా ఎందుకున్నారని ప్రశ్న
- ఎలాంటి దర్యాప్తుకైనా తాను సిద్ధమని స్పష్టీకరణ
- బెదిరింపులకు, బ్లాక్‌మెయిళ్లకు భయపడనని తేల్చిచెప్పిన శివకుమార్



తన ఆస్తుల విషయంలో కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి చేస్తున్న ఆరోపణలపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఘాటుగా స్పందించారు. ...మిగతా 2 లో...

# ప్రయాణం రద్దయిందా?

- మీ రైలు టికెట్‌ను మరొకరికి బదిలీ చేయొచ్చు తెలుసా..!
- కన్ఫర్మ్ అయిన రైలు టికెట్‌ను ఇతరులకు బదిలీ చేసే అవకాశం
- కుటుంబ సభ్యులకు సులువుగా టికెట్ బదిలీ
- వివాహ బృందాలకూ వర్తించే సదుపాయం
- ఒక్కసారి మాత్రమే పేరు మార్పునకు అనుమతి
- ఆఫ్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలన్న రైల్వే శాఖ



ప్రజాసీమ

# నా ఆస్తులు రూ.1,400 కోట్లు, అన్నీ చట్టబద్ధమే..!

మొదటిపేజీ తరువాయి

తన ఆస్తులన్నీ చట్టబద్ధంగా సంపాదించినవేనని, ఆదాయపు పన్ను శాఖకు అన్ని వివరాలు వెల్లడించానని స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, కుమారస్వామిపై ఎదురుదాడికి దిగారు."అవును, ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నాకు రూ.1,400 కోట్ల ఆస్తులు ఉన్నాయి. అవన్నీ చట్టపరిధిలోనే సంపాదించాను. కుమారస్వామి నిరాశ, నిస్పృహలతో ఇలా మాట్లాడుతున్నారు" అని శివకుమార్ అన్నారు. బీజేపీ-జేడీఎస్ కూటమిలో నెలకొన్న అంతర్గత విభేదాలే కుమారస్వామి అసహనానికి కారణమని ఆయన ఆరోపించారు.నైస్ ప్రాజెక్టుపై కుమారస్వామిని శివకుమార్ నిలదీశారు. "ఆయన తండ్రి హెచ్.డి.దేవెగౌడ ఆ ప్రాజెక్టు ఒప్పందంపై సంతకం చేశారు. కుమారస్వామి కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. అప్పుడు ఈ విషయంపై ఎందుకు మౌనంగా ఉన్నారు? గాంధీ అనే వ్యక్తికి టెండర్ కట్టబెట్టాలని ప్రయత్నించి, కోర్టుతో మొట్టికాయలు కూడా తిన్నారు. బినామీ పేర్లతో ఎన్నో లావాదేవీలు జరిగాయి. ఆయనలా నేను పేర్లు చెప్పాలనుకోవడం లేదు" అని విమర్శించారు.ఒక రైతు కుమారుడిగా, పారిశ్రామికవేత్తగా తాను ఆస్తులు సంపాదించడంలో తప్పేంటని శివకుమార్ ప్రశ్నించారు. "నాకు ఆస్తులు ఉండకూడదా? నా పిల్లలు ఆస్తులు కొనకూడదా? చట్టం అనుమతించిన మేరకే అన్నీ చేశాను. కుమారస్వామి ఏమైనా ఐటీ అధికారా? ఆయన దగ్గర సమాచారం ఉంటే ఆదాయపు పన్ను శాఖకు ఇవ్వమనండి" అని సవాల్ విసిరారు. బెంగళూరు-మైసూరు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ (నైస్ రోడ్), బిడది టౌన్‌షిప్ ప్రాజెక్టుల పరిధిలో కుమారస్వామి, ఆయన కుటుంబ సభ్యులకు ఆస్తులు ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు.శోభా డెవలపర్స్‌లో రూ.5 కోట్లు పెట్టుబడి పెట్టి దాని విలువను రూ.2,000 కోట్లకు పెంచారన్న ఆరోపణలను కూడా శివకుమార్ తోసిపుచ్చారు. "దివంగత మాజీ సీఎం ఎస్.బంగారప్ప హయాంలో రూ.99,000కు ఒక స్థలం కొన్నాను. ఈ రోజు దాని విలువ రూ.20 కోట్లు. ఇందులో తప్పేముంది? నేను లంచం తీసుకున్నానా? ఏదైనా స్కామ్‌లో దొరికానా? అలాంటిదేమీ జరగలేదు. నాకు ఇలాంటి వందల ఆస్తులున్నాయి" అని వివరించారు.విధానసౌధ మెట్లపై చర్చకు రావాలన్న కుమారస్వామి సవాల్‌పై స్పందిస్తూ, చర్చ జరగాల్సింది అసెంబ్లీలో అని, కావాలంటే ఫ్రీడమ్ పార్క్‌లో బహిరంగ చర్చ పెట్టుకోవచ్చని సూచించారు. దేశవ్యాప్తంగా టోల్‌లను రద్దు చేయలాని ప్రధాని మోదీని కోరే దమ్ము కుమారస్వామికి ఉందా? అని ప్రశ్నించారు."ఆరోపణలు పార్ట్ 1 మాత్రమేనన్న వ్యాఖ్యలకు, బెదిరింపులకు, స్టింగ్ ఆపరేషన్లకు భయపడను. స్వామీజీల ఫోన్లనే ట్యాప్ చేసిన వారు నన్ను వదులుతారా? ఆయన సీఎంగా ఉన్నప్పుడే నేను భయపడలేదు, ఇప్పుడు భయపడతానా? మా ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను వారు తట్టుకోలేకపోతున్నారు. అసూయకు మందు లేదు" అని శివకుమార్ అన్నారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల కమిషన్, ఈడీ వద్ద ఉన్నాయని, ఏ పెద్ద ఏజెన్సీతోనైనా దర్యాప్తు చేయించుకోవడానికి తాను సిద్ధమని స్పష్టం చేశారు.

## మాలల రోస్టర్ పాయింట్ సవరించాలని పోస్టర్ ఆవిష్కరణ.

(ప్రజా సీమ )

మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 4న తెలంగాణ మాల స్టూడెంట్ జి ఎస్ సి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో మాలలు జరుగుతున్న అన్యాయంపై రోస్టర్ పాయింట్ సవరించేదానిమీద సభ నిర్వహించడం కోసం ఈరోజు గోదావరిఖని శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్ లో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ముఖ్య అతిథులు మాల సంఘం తెలంగాణ స్టూడెంట్ జేఏసీ చైర్మన్. ఈ మాదాస్ రాహుల్ రావు వైస్ చైర్మన్ పండుగ భానుతేజ. రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు. ప్రధాన కార్యదర్శి దెబ్బేట కమల్ .రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ సోగాల వెంకటి. ప్రధాన కార్యదర్శి మరి ఐలయ్య. టీం వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం సీనియర్ నాయకులు ముక్క సుదర్శన్. ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీదేవవెంకటేశం. టీం ప్రధాన కార్యదర్శి దాసరి రాజు.సలహాదారులు బొమ్మక వెంకటేశ్వర్లు .క డమండ శ్రీహరి నూకల మొండి. అందుగుల లింగయ్య నంది నరేష్. యువజన ప్రధాన కార్యదర్శి పసరగొండ రామ్ కి స్టూడెంట్ లీడర్ బైరిమల దుర్గాప్రసాద్. గూడెపురాణదీర్. ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ కాసర్ల వెంకటస్వామి బుర్రి శ్యామ్ గుమ్మడి పెద్దలు బాదేఅంజయ్య దాసరి కిరణ్. ఉపాధ్యక్షులు మల్లేపల్లి నాగేష్ మరియు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించింది మాల సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలి మధు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.



## పీఎం శ్రీ కమాన్ పూర్ విద్యార్థుల విజయఢంకా

(ప్రజా సీమ )

జిల్లాస్థాయిలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల క్రీడా పోటీల్లో కమాన్ పూర్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. కమాన్ పూర్ పాఠశాల నుండి పాల్గొన్న మన పీఎం శ్రీ కమాన్ పూర్ పాఠశాల విద్యార్థులురెండు విభాగాల్లోనూ గెలుపొంది జిల్లా విద్యాధికారి నుండి ప్రథమ బహుమతులు సాధించి పాఠశాల కీర్తిని మరింత ఇనుమడింపజేశారు. చరిస్మా, మాక్ పార్లమెంట్ ప్రథమ బహుమతి సాధించారు. రవిత్రేణి -ద్వితీయ బహుమతి గెలుపొందారు.పాఠశాలకు కీర్తిసచ్చిన విద్యార్థులను ఎంఈఓ విజయకుమార్ అభినందించారు.



## బోరుకు మరమ్మతు చేయించిన ఉప సర్పంచ్ సాగర్

### ప్రజల తాగునీటి కష్టాలపై వెంటనే స్పందన

(ప్రజా సీమ )

వాంకిడి మండలం కిరిడి గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు గ్రామ ఉప సర్పంచ్ సాగర్ అండగా నిలిచారు.గ్రామంలోని ప్రధాన బోరు మోటారు గత వారం రోజులుగా చెడిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోరు పనిచేయకపోవడంతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ సాగర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. మెకానిక్ ను పిలిపించి బోరు మోటారుకు మరమ్మతులు చేయించారు. మోటారును బాగు చేయడంతో బోరు నుంచి తిరిగి నీటి సరఫరా ప్రారంభమైంది. దీంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో మహిళలు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో స్పందించి బోరుకు మరమ్మతులు చేయించిన ఉప సర్పంచ్ సాగర్ ను గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అభినందించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సాగర్ మాట్లాడుతూ పదవి కంటే ప్రజల అవసరాలు, వారి సమస్యల పరిష్కారమే తనకు ముఖ్యమని తెలిపారు. గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు తదితర మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## జనగామలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం

(ప్రజా సీమ )

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల (ఆవుల) శ్యామణి రమేష్ , ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ పెద్దపల్లి కమిటీ సభ్యులు కవ్వంపల్లి సతీష్ , హాస్టల్ సంక్షేమ అధికారి తిరుపతమ్మ , ఆర్ఐ రాజేందర్ , జీపీఓ సురేష్ , మున్సిపల్ వార్డు ఆఫీసర్ చిలుముల ఐల్లయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జనగామ రాయలింగు , మాజీ కౌన్సిలర్ జనగామ చంద్రయ్య తదితరులు హాజరయ్యారు.అలాగే అడబత్తుల మల్లేషం, మేకల రాయలింగు, జువ్వాడి మాధవ్, జనగామ లింగయ్య, తోడుపునూరి రమేష్, జనగామ మల్లేష్, జనగామ కృష్ణంరాజు, భీముని తిరుపతి, అరెల్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పౌర హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం, మరియు దళితులపైన ఇంకా ఎక్కడైనా వివక్షత కొనసాగితే ఊపేక్షించవద్దని, దళిత వాడల్లో మున్సిపల్ శానిటేషన్ వారు డ్రైనేజీ రోడ్డు సౌకర్యాలు,ప్రభుత్వ పథకాలు కల్పించాలని,గ్రామం లో గుడి మాన్యం భూములు కాపాడాలని గ్రామ ప్రజలు వారికీ చెప్పటం జరిగింది ౦ష ర్ బీసీ నిరుపేద పిల్లలకు ఇంటర్ నుండి పై చదువు కొనే విద్యార్థిని విద్యార్థుల కు హాస్టల్ సౌకర్యం కల్పిస్తాం అని, వంటి అంశాలపై అవగాహన కల్పించారు.




## బాలికల వసతి గృహంలో డీడీ జాదవ్ అంబాజీ ఆకస్మిక తనిఖీ

(ప్రజా సీమ )

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలను జిల్లా గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు జాదవ్ అంబాజీ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థినుల హాజరు, తరగతి గదుల్లో బోధన, వసతి గృహ నిర్వహణ, భోజనశాల, వంటశాల, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, వైద్య సదుపాయాలు, విద్యార్థుల భద్రతా చర్యలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజన నాణ్యత, వసతి సౌకర్యాలు, ఆరోగ్యం, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థినికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం అందేలా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బాలికల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సౌకర్యాలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం పాఠశాలల్లోని రికార్డులు, విద్యార్థుల హాజరు, వసతి గృహ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా పాఠశాలల నిర్వహణ మరింత మెరుగుపడాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన లక్ష్యమని జాదవ్ అంబాజీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జాదవ్ మహేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ శ్రీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా వివాదం...

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్ నేపథ్యంలో ఇండియా కూటమి నేడు ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహిస్తోంది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఉమ్మడి పోరుకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.ఓటర్ల జాబితా నుంచి సుమారు 13 కోట్ల పేర్లను అక్రమంగా తొలగించారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్‌లోనే అంతర్గత విభేదాలున్నాయని, ఇద్దరు కమిషనర్లు పలుమార్లు అభ్యంతరాలు తెలిపారని మీడియా కథనాలు రావడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేసి, తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని, సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలని కూటమి డిమాండ్ చేస్తోంది.ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో పాటు తృణమూల్ కాంగ్రెస్, ఎస్పీ, వామపక్షాలు, ఎన్సీపీ (ఎస్పీ), శివసేన (యూబీటీ) నేతలు పాల్గొంటున్నారు. సీఈసీని తొలగించేందుకు పార్లమెంటు ఉభయ సభల్లో కొత్తగా అభిశంసన నోటీసు ఇవ్వడం, దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టడం వంటి అంశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అయితే, ఈ కీలక సమావేశానికి డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) దూరంగా ఉంటున్నాయి. తాము ఇండియా కూటమిలో భాగం కాదని 'ఆప్' ఇప్పటికే స్పష్టం చేయగా, తమిళనాడులో కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల కారణంగా డీఎంకే హాజరుకావడం లేదు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా వ్యక్తిగతంగా హాజరుకాకుండా తన ప్రతినిధులను పంపుతున్నారు. నిన్న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో సీఈసీని "ప్రభుత్వ కీలుబొమ్మ"గా అభివర్ణించిన కాంగ్రెస్.. ప్రధాని, హోంమంత్రి రాజీనామా చేయాలని కూడా తీర్మానించింది.

## ఎమ్మెల్సీ టికెట్లపై తీన్మార్ మల్లన్న ఫైర్.. జానారెడ్డి కుట్ర అంటూ సంచలన ఆరోపణ

మొదటిపేజీ తరువాయి

దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, సీనియర్ నేత జానారెడ్డి నాటకమాడారని సంచలన వ్యాఖ్యలు చేశారు.మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డిని, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటించింది. దీనిపై మల్లన్న మాట్లాడుతూ... ఈ నిర్ణయం తనకు ఆశ్చర్యం కలిగించలేదన్నారు. "రెడ్ల పార్టీ రెడ్లకు కాకుండా బీసీలకు టికెట్లు ఇస్తేనే ఆశ్చర్యపడాలి" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోని రెడ్లు ఓ నాటకమాడారని, ఈ కేటాయింపుల వెనుక జానారెడ్డితో పాటు మరో టీచర్ ఎమ్మెల్సీ, ఇంకో రెడ్డి నేత కుట్ర ఉందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులు కేవలం 'బలిపశువులు' మాత్రమేనని మల్లన్న అభివర్ణించారు. పార్టీ గెలవడం కాదు, రెడ్లు గెలవాలన్నదే వారి లక్ష్యమని, దీని కోసం బీఆర్ఎస్‌లోని ఒక వ్యక్తితో రహస్య ఒప్పందం కూడా కుదిరిందని ఆరోపించారు. ఈ స్థానాల్లో కాంగ్రెస్‌కు గతంలో కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదని, తాను గెలిచిన తర్వాతే అక్కడ ఆ పార్టీకి గుర్తింపు వచ్చిందని గుర్తుచేశారు.ఈ ఎన్నికలు రెడ్లు, వెలమలకు, బీసీలకు మధ్య జరుగుతున్న పోరాటంగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీ వాదం లేదని నిరూపించే ప్రయత్నం జరుగుతోందన్నారు. తమ తెలంగాణ రాజ్య అధికార పార్టీ తరఫున రెండు స్థానాల్లోనూ బీసీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపిస్తామని తీన్మార్ మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. తన అభ్యర్థిత్వంపై త్వరలోనే స్పష్టత వస్తుందని తెలిపారు.

## కేసీఆర్ కట్టినవాటికి రేవంత్ రిబ్బన్లు కట్ చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

"కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఒక 'రిబ్బన్ కటింగ్ సీఎం' అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్మించిన కట్టడాలకే రేవంత్ రెడ్డి రిబ్బన్లు కత్తిరిస్తున్నారని ఆరోపించారు. రేవంత్, ఇప్పుడు ఆయన కట్టిన వాటినే ప్రారంభిస్తున్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కేసీఆర్ ఆనవాళ్లు కాదా?" అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. సిరిసిల్లలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభకు ప్రజల నుంచి స్పందన లేదని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన ఓ సవాల్ విసిరారు. సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అభివృద్ధిలో కనీసం 10 శాతం అయినా తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో చేసి చూపించాలని అన్నారు. ముఖ్యమంత్రి సొంత గ్రామంలోనే కరెంట్ సరఫరా సరిగా లేదని ఎద్దేవా చేశారు."తెలంగాణలో కాంగ్రెస్ తల్లిని నిలబెట్టారు. రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారు. అప్పుడు కాంగ్రెస్ తల్లిని ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు పంపుతాం" అని కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు

మొదటిపేజీ తరువాయి

ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా చేసిన పరిశోధనలో వెల్లడైన అంశాలు నిజమేనని చాలామంది నమ్ముతున్నారని, దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అయితే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

### కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ...

## మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!

మొదటిపేజీ తరువాయి

తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరో పిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థిం చుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## డాగన్ తో చర్చలు సఫలీకృతం అయ్యేనా!?

భారత్ తో డ్రాగన్ మళ్లీ కలిసేందుకు సిద్ధమైంది. గత విద్వేషాలకు స్వస్తి పలుకుతూ భారత్ తో సుస్థిర బంధం ఏర్పరుచుకోవడానికి చైనా తహతహ లాడుతోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తదనంతర పరిణామాలతో భారత్ విమానయాన సంస్థలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేసింది. దీంతో పాకిస్తాన్ మీదుగా వెళ్లాల్సిన భారత విమానాలు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఐరోపా, ఉత్తర అమెరికా వైపు వెళ్లే విమానాలు ఇతర మార్గాల్లో వెళ్తున్నాయి. దీనివల్ల ప్రయాణ సమయం, నిర్వహణ ఖర్చు పెరగడం వల్ల విమానయాన సంస్థలపై ఆర్థిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ గత ఏడాది కాలంగా ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా చైనాలోని హోటాన్ మీదుగా విమానాలు నడిపేందుకు అనుమతివ్వాలని డ్రాగన్ ను కోరుతోంది.అయితే ఇన్నాళ్లూ భారత్ చేసిన ఈ ప్రతిపాదనపై చైనా స్పందించడం లేదు. కానీ తాజాగా బ్రిక్స్ సదస్సు సందర్భంగా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ భారత్‌లో పర్యటించినప్పుడు.. ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైనా అధికారులతో భారత అధికారులు చర్చలు జరుపుతున్నారు. భారత విమానయాన సంస్థలకు ప్రత్యామ్నాయ మార్గంగా జిన్‌జియాంగ్ గగనతలాన్ని ఇచ్చేందుకు భారత్.. చైనాతో చర్చలు జరుపుతోందని అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతోందని వారు స్పష్టం చేశారు.జిన్‌పింగ్ ఢిల్లీ పర్యటనకు ముందు, చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, ఆరు సంవత్సరాలుగా నిలిపివేసిన మార్గాన్ని పునరుద్ధరిస్తూ.. సెప్టెంబర్ 21 నుండి గ్వాంగ్‌జౌ–న్యూఢిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కోవిడ్ మహమ్మారి, భారత్–చైనా సరిహద్దు వెంబడి నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నంలో ఇదొక భాగం. భారత్–చైనా మధ్య పునఃప్రారంభించిన తొలి భారతీయ విమానయాన సంస్థ ఇండిగో. గత అక్టోబర్‌లో కోల్‌కతా–గ్వాంగ్‌జౌ మధ్య ఇండిగో సర్వీసులను పునఃప్రారంభించింది. నవంబర్‌లో ఢిల్లీ–గ్వాంగ్‌జౌ మధ్య కూడా భారత్–చైనా ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 1న ఢిల్లీ–షాంఘై సర్వీసులను నడిపింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు చైనా మీదుగా ఇతర దేశాలకు వెళ్లేందుకు భారత్ అనుమతులు కోరుతోంది. మరోవైపు భారత్–చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే నేడు మెరుగ్గా ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అభిప్రాయపడ్డారు. సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు. సోమవారం న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు స్పందించారు. "గతంతో పోలిస్తే ప్రస్తుతం సంబంధాలు మెరుగ్గా ఉన్నాయా అని నన్ను అడిగితే, 'అవును' అని అంటాను. 2024తో పోలిస్తే అవి మరింత మెరుగ్గా ఉన్నాయి." అన్నారు. 2020లో భారత్– చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నిలిచిపోయాయని జైశంకర్ చెప్పారు. వాణిజ్యం కొనసాగినప్పటికీ, అధికారిక రాకపోకలు, వీసా

## రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే

### -నేడు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

(ప్రజా సీమ )

మనిషి రక్తం అమూల్యమైనది. ఎందుకంటే రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరక్క దేశంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే. ఈ రక్తంలో గ్రూపులు ఉన్నాయి గానీ.. రక్తానికి ప్రాంతాలు లేవు, కులమత భేదాలు లేవు. సమైక్య భావనను ఈ రక్తం పూర్తిస్థాయిలో చూపిస్తుంది. ఎవరెక్కడివారైనా.. గ్రూపు సరిపోతే చాలు, భేషుగ్గా ఆ రక్తం ఎక్కించుకోవచ్చు.మన దేశంలో నాలుగు కోట్ల యూనిట్ల రక్తం అవసరం కాగా.. కేవలం 40 లక్షల యూనిట్లే అందుబాటులో ఉంది. మిగతా దేశాలతో చూస్తే మన దేశంలో స్వచ్ఛందంగా రక్తం దానం చేసేవారి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడున్న పరిస్థితిలో దేశంలో డిమాండుకు తగినంత రక్తం అందుబాటులో లేదు. ఇక మన రాష్ట్రం విషయానికొస్తే... రాష్ట్ర జనాభాలో ఒక్క శాతం మంది సంవత్సరానికి ఒకసారి రక్తం దానం చేసినా రక్తం కొరత తీరుతందంటున్నారు వైద్యులు.మన దేశంలో జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం 1975 నుంచి ప్రారంభమైంది. అయితే రక్తదానంపై ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తే... ఆశించిన స్థాయిలో దాతలు ముందుకొస్తారని వైద్యులు అంటున్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం ను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపుకుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ పద్ధతి ప్రారంభమయింది. ఈ రోజున ప్రత్యేకంగా రక్తదానంపై కొన్ని కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు రక్తదానం యొక్క ఆవశ్యకత గురించి తెలియచేస్తూ వారు రక్తదానం చేసేలా వారిలో చైతన్యాన్ని కలిగిస్తారు.




## నేడు ప్రపంచ శాకాహార దినోత్సవం

### -శాకాహార అవగాహన నెలగా అక్టోబర్

(ప్రజా సీమ )

ప్రపంచ శాకాహార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబరు 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మూగజీవాలపై మానవ ప్రేమను ప్రోత్సహించి, పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడేదిశగా ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం నిర్వహించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా శాకాహారులను ఒక వేదికపైకి తీసుకువచ్చేందుకు 1970లలో ఉత్తర అమెరికా శాకాహార సొసైటీ ఏర్పడింది. 1977లో తొలిసారిగా అమెరికాలో ఈ దినోత్సవాన్ని ప్రారంభించగా,1978లో అంతర్జాతీయ శాకాహారం యూనియన్ ఆమోదించింది. ప్రపంచ శాకాహారం దినోత్సవం సందర్భంగా అక్టోబరు నెల శాకాహార అవగాహన నెలగా ప్రారంభమై, నవంబరు 1న ప్రపంచ వేగన్ దినోత్సవంతో ముగుస్తుంది. శాకాహార పద్ధతులు, ప్రయోజనాలను ప్రోత్సహించడానికి స్థానిక, ప్రాంతీయ, జాతీయ సమూహాలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తాయి.శాకాహారం ప్రాముఖ్యతను తెలిపేందుకు, అవగాహన కలిగించేందుకు వివిధ దినోత్సవాలు కూడా ఉన్నాయి.

# వంగ గీతకు జనసేన 'ఓపెన్ డిబేట్' సవాల్: 'అభివృద్ధి ఎక్కడో ప్రజల్లోనే తేల్చుకుందాం.. రండి

## వ్యక్తిగత దూషణలు మా సంస్కృతి కాదు.. పిఠాపురం లోతట్టు ప్రాంతాల్లో అడుగుపెడితే ఎవరి హయాంలో ఏం జరిగిందో ప్రజలే చెబుతారు!"





పిఠాపురం (ప్రజా సీమ )

పిఠాపురం అభివృద్ధిపై మాజీ ఎంపీ, వైసీపీ నాయకురాలు వంగ గీత చేసిన వ్యాఖ్యలకు జనసేన నేతలు కౌంటర్ ఇచ్చారు. జనసేన ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్, బుర్ర దివ్యరాజ్, మార్కెట్‌యార్డు చైర్మన్ సూర్యప్రకాశ్, ఏపీ స్టేట్ బీసీ డైరెక్టర్ పెంకే జగదీష్ స్పందిస్తూ.. అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు.ఎవరి హయాంలో ఏ పనులు జరిగాయి? ఎన్ని నిధులు వచ్చాయి? ఎన్ని పనులు పూర్తయ్యాయి? అనే అంశాలపై ప్రజల సమక్షంలో చర్చిద్దామని పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో సుమారు రూ.1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు జరిగాయని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, ఆర్ఓబీ, తీర రక్షణ తదితర పనులు చేపడుతున్నామని తెలిపారు.రోడ్ల అభివృద్ధికి రూ.200 కోట్లకు పైగా పనులు పూర్తయ్యాయని లేదా కొనసాగుతున్నాయని, 600కు పైగా సీసీ, బీటీ రోడ్ల పనులు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన విషయాన్ని వారు ప్రస్తావించారు. శిలాఫలకాలు వేయడమే అభివృద్ధి కాదని, పనులు పూర్తై ప్రజలకు ప్రయోజనం కలగడమే అభివృద్ధికి కొలమానమన్నారు.గతంలో ప్రజలు ఎదుర్కొన్న రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, రాకపోకల సమస్యలతో పాటు ప్రస్తుతం చేపడుతున్న మౌలిక వసతుల పనులను ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు, మహిళలు, మత్స్యకారులు, పేదలు, బీసీలను కలిసి వారి సమస్యలను తెలుసుకుని గతం, వర్తమానంపై ప్రజల సమక్షంలో చర్చిద్దామని అన్నారు. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందుంచుతామని జనసేన నేతలు తెలిపారు. వ్యక్తిగత విమర్శలకు తావివ్వకుండా పనులు, నిధులు, అభివృద్ధి ఫలితాలపైనే మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు. ఓపెన్ డిబేట్‌కు వంగ గీత సిద్ధమైతే ప్రజల మధ్యే చర్చిద్దామని వారు పేర్కొన్నారు.

# పిఠాపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన,ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారానికి చర్యలు..

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్..

పిఠాపురం : (ప్రజా సీమ )

పిఠాపురం కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు, ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులకు ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. పాడా పీడీ డాక్టర్ ఎన్.వీ. శివరాం రప్రసాద్, మున్సిపల్ అధికారులతో కలిసి పిఠాపురం లో క్షేత్రస్థాయిలో పర్యటించారు.
తొలుత పిఠాపురం పాద గయ దగ్గరలో సామర్ల కోట కు వెళ్లే రహదారి పక్కన ఉన్న బ్రాహ్మణ కాలనీలో పర్యటించారు.అక్కడ పరిస్థితులను పరిశీలించి,కాలనీ వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కాలనీలో తాగునీరుకు పైపులైన్, సీసీ రోడ్డు, మురికి కాలువ, ట్రాన్స్ఫార్మర్ సదుపాయాలు కల్పించాలని కాలనీవాసులు.. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం పిఠాపురం మండలం పి. రాయ వరంలోని స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, పారిశుద్ధ్య నిర్వహణ, తడి–పొడి చెత్త సేకరణ,తాగునీరు ట్యాంకులకు క్లోరినేషన్, మురికి కాలువలకు పూడిక తీత,ప్రభుత్వ సేవలు వంటి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ తనిఖీ చేసి వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో తాగునీరు, పారిశుద్ధ్య వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. పి.రాయవరం, గొల్లప్రోలు మండలం ఏ.కే.మల్లవరం గ్రామాలలో ముంపు బారిన పడిన పంట పొలాలను పరిశీలించి.... అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముంపుకు గురికావడానికి



గల కారణాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. పంట పొలాలు ముంపునకు గురికాకుండా రైతులకు శాశ్వత పరిష్కారాలు చూపాలని అధికారులకు స్పష్టం చేశారు. భవిష్యత్తు లో ముంపు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చివరిగా పిఠాపురం పాడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్...డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల పిఠాపురం పర్యటన సందర్భంగా అందిన వినతుల పరిష్కార పురోగతిని సమీక్షించారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాడా అదనపు పీడీ వసంత మాధవి, మున్సిపల్ కమిషనర్ ఎస్.టీ.వీ.రాజేశ్వరరావు, ఎంపీడీవో కృష్ణవేణి, ఏడీఏ స్వాతి; గొల్లప్రోలు తహసీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పిఠాపురంలో వైభవంగా 'పితృదేవతల కృతజ్ఞతా' అన్న సమారాధన

## మూడవ రోజుకు చేరిన అన్నప్రసాద వితరణ

## సొంత నిధులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





పిఠాపురం (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న భారీ అన్నసమారాధన కార్యక్రమం భక్తుల జయజయధ్వానాల మధ్య మూడవ రోజుకు చేరింది. మహాలయ పితృపక్షాల పుణ్యదినాలను పురస్కరించుకుని, పితృదేవతలకు కృతజ్ఞతలు సమర్పించే ఈ పవిత్ర కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా 14 రోజుల పాటు, 13 ప్రముఖ ఆలయాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహింపజేస్తున్నారు. ఈ ధార్మిక మహోత్సవంలో భాగంగా బుధవారం పిఠాపురం టౌన్ పరిధిలోని చారిత్రాత్మక రాజుగారి కోట వద్ద గల శ్రీ కోట శక్తి అమ్మవారి గుడి వద్ద, అలాగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం వద్ద మూడవ రోజు అన్న సమారాధనను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలకు విచ్చేసిన వేలాది మంది భక్తులకు, స్థానిక ప్రజలకు జనసేన నాయకులు, కార్యకర్తలు స్వయంగా వడ్డించి అన్నప్రసాదాన్ని అందజేశారు. పితృపక్షాల వేళ నియోజకవర్గ ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్ మానవతా దృక్పథాన్ని స్థానికులు, భక్తులు కొనియాడారు. పిఠాపురం టౌన్‌లో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జోగ వీర వెంకటరమణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆయనతో పాటు జనసేన పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, వీర మహిళలు, పెద్ద సంఖ్యలో జనసైనికులు మరియు కార్యకర్తలు పాల్గొని సేవలందించారు. రానున్న రోజుల్లోనూ నియోజకవర్గంలోని మిగిలిన నిర్దేశిత ఆలయాల్లో ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించారు

# పుంగనూరులో రైతు బజార్ ప్రారంభించిన మధుసూదన్ నాయుడు!

**పుంగనూరు ప్రజా సీమ :**

పట్టణంలోని ఏఎంసీ మార్కెట్ ఆవరణంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు బజార్ ను నియోజకవర్గ ఇంచార్జ్ మధుసూదన్ నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ రైతు బజార్ వల్ల దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు తమ పంటలను విక్రయించుకునే అవకాశం కలగనున్నది అని , కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు రాయల్, సమీపతి యాదవ్ , సుబ్రహ్మణ్యం రాజు , సోమల సురేష్, శ్రీనివాసులు , ఇబ్రహీం, ఆసురి బాలాజీ, కవిత ,ఖలీల్ భాయ్, చిన్న రాయల్, ధోబి కాలనీ రమేష, వడ్డెర సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, విరూపాక్షి, చైతన్య రాయల్, జనార్ధన్ రాయల్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# సేవకార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి

- 10 టీవీ రిపోర్టర్ డి.ఎస్ లక్ష్మీపతి పిలుపు

- ఆనంద నిలయంలో తన కుమారుడి ప్రదీప్ పుట్టినరోజు వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలని 10టీవి రిపోర్టర్ డి.ఎస్ లక్ష్మీపతి పేర్కొన్నారు.బుధవారం తన చిన్న కుమారుడు డి.ఎల్ ప్రదీప్ పుట్టినరోజు వేడుకలను ధాత్రి ఆనంద నిలయం వృద్ధుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా వృద్ధులకు పోషక విలువలతో కూడిన అన్నదానం నిర్వహించగా ప్రదీప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలు,ఇతర శుభకార్యాలను నిరాడంబరంగా జరుపుకొని అందుకు ఖర్చుచేసే సొమ్మును సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్నారు.ప్రస్తుత సమాజంలో చాలామంది వృద్ధులు అందరూ ఉన్నా ఆదరణకు నోచుకోలేకపోతున్నారన్నారు.అలాంటి వారికి అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆనంద నిలయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు అద్భుతమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని ప్రశంసించారు.డాక్టర్ స్వాతి చక్రపాణి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.అనంతరం స్వాతి చక్రపాణి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర అమోఘమని,వారు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.చిరంజీవి ప్రదీప్ గొప్ప చదువులను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్కింటి రవీంద్ర,సెక్రటరీ మోడెం శ్రీనివాస రావు,పాత్రికేయులు శ్రీనివాసులు రెడ్డి,అశోక్ కుమార్,ఈశ్వర్ రెడ్డి,ప్రణీత్,మణి కుమార్,విజయ్,సీబీఎన్ రెడ్డి శేఖర్,ఆంధ్రనాడు హరిప్రసాద్,వెంకటేష్,హరి ప్రసాద్,ఆనంద నిలయం సిబ్బంది పాల్గొన్నారు.




# ఆదిత్య కళాశాలలో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

- స్వాస్థ్య ఆసుపత్రి వైద్యులచే వైద్యపరీక్షలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వాస్థ్య ఆసుపత్రి సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో స్వాస్థ్య ఆసుపత్రికి చెందిన డాక్టర్ వేదశ్రీ,జనరల్ ఫిజీషియన్,డా.ముసాదిక్,ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు వైద్యసేవలు అందించారు.విద్యార్థులు,అధ్యాపకులు మరియు సిబ్బందికి సాధారణ ఆరోగ్య సమస్యలు,ఎముకలు మరియు కీళ్లకు సంబంధించిన సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు.అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాలలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతోపాటు,అవసరమైన వారికి ప్రాథమిక వైద్యసలహాలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డా.టి.అమరనాథ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన స్వాస్థ్య హాస్పిటల్స్ వైద్యులు,సిబ్బందికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# పుల్లంపేటలో చెత్త నుండి సంపద సృష్టికి శ్రీకారం





## వర్మీ కంపోస్ట్ కేంద్రంలో వానపాముల విడుదల

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

సాల్వేజ్ మేనేజ్‌మెంట్ ద్వారా చెత్త నుండి సంపద సృష్టించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, పుల్లంపేట మండల కేంద్రంలోని వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రంలో ఈరోజు వానపాములను విడుదల చేశారు. జిల్లా అధికారుల సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా చెత్త నుండి సంపద తయారీ విధానానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చెత్త నుండి సంపద ఎలా తయారు చేయాలి, సాల్వేజ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేయాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు.ప్రతి గ్రామంలో 50 మంది లబ్ధిదారులుఈ సందర్భంగా మండల పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి సాల్వేజ్ మేనేజ్‌మెంట్ కేంద్రం వద్ద ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో కనీసం 50 మంది లబ్ధిదారులకు చెత్తను వర్మీ కంపోస్ట్‌గా ఎలా తయారు చేసుకోవాలి, వాటి ప్రాముఖ్యత ఏమిటి అనే విషయాలను వివరించి ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వర్మీ కంపోస్ట్ వద్ద అవసరమైతే లబ్ధిదారులకు సహకారంతో ఎలా తయారు చేసుకోవాలో ప్రత్యక్షంగా చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు.

**తడి చెత్త -- పొడి చెత్త వేరు చేయాలి**

పుల్లంపేట పంచాయతీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ, గ్రామాల్లో బిన్ బ్యాక్ (తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం) విధానాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. మీ గుమ్మం ముందుకు వస్తున్న స్వచ్ఛ రథానికి గ్రీన్ అంబాసిడర్ ద్వారా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం వల్ల ఎరువులు తయారీ సులభతరమవుతుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా శుభ్రతను పాటించాలని,మరి ముఖ్యంగా అక్టోబర్ రెండో తారీఖున గాంధీజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గా ఎక్కడైనా చికెన్ షాప్లు మటన్ షాపులు.మూసివేయాలని వాటిని నిర్వహించకూడదని ఆయన తెలియజేశారు. పుల్లంపేట మండల కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకుని పక్క గ్రామాలు కూడా ఇదే విధానాన్ని ఆచరించేలా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జనార్దన్, ప్రవీణ్, మౌనిక, శ్రీదేవి, సుభాష్, లక్ష్మీకళ, నాగమణి. హరి. గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛరథశీ దసరా ధమాకా

## మన ప్రభుత్వ వాహనం.. స్వచ్ఛరథం దసరా ధమాకా ఆఫర్లతో గ్రామాల్లో పర్యటన





**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

ప్రజల వద్ద నిరుపయోగంగా ఉన్న పాత వస్తువులను సేకరించి వాటికి తగిన విలువైన వస్తువులు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛరథం కార్యక్రమం పుల్లంపేట మండలంలో కొనసాగుతోంది. దసరా పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా “దసరా ధమాకా” ఆఫర్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు.స్వచ్ఛరథం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల వద్ద ఉన్న ఇనుప వస్తువులు, పాత పుస్తకాలు, ప్లాస్టిక్ వస్తువులు, డ్రమ్ములు తదితర నిరుపయోగ వస్తువులను సేకరిస్తోంది. సాల్వేజ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అధికారులు తెలిపారు.ప్రతి ఒక్కరూ కనీసం 10 కిలోలకు తగ్గకుండా నిరుపయోగ వస్తువులను స్వచ్ఛరథం వాహనదారుడికి అందజేస్తే, వాటికి అనుగుణంగా అవసరమైన ముడి సరుకును పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా దసరా పండుగ సందర్భంగా సేకరణలో పాల్గొన్న వారిలో లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛరథం వాహనానికి దసరా ధమాకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామ ప్రజలు స్వచ్ఛరథం సేవలను సద్వినియోగం చేసుకుని తమ వద్ద ఉన్న నిరుపయోగ వస్తువులను అందజేయాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అధికారులు కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో శ్రీధర్ రెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొమ్మును కార్పొరేట్లకి దోచిపెట్టడమే మోడీ నైజం

- హార్టికల్చర్ హబ్ ద్వారా ప్రజలకు ఒరిగేది శూన్యం

- ప్రైవేటీకరణ విధానంతో ప్రజలకు అన్యాయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**



హార్టికల్చర్ హబ్ పేరుతో లక్ష కోట్లతో పెట్టుబడులు సరే పేద ప్రజలకు,రైతులకు ఒరిగేది ఏమిటో స్పష్టం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ డిమాండ్ చేశారు.బుధవారం మదనపల్లె పట్టణం దొంతివీధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అన్నమయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్,మదనపల్లె మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అలీ,రిటైర్డ్ ఎంఈఓ బి.ఈశ్వరయ్య,నిమ్మనపల్లె మండల బీసీ మాజీ అధ్యక్షులు నాగరాజ,జిల్లా ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు రవీంద్ర,మండల నాయకులు గాంధీ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు,కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటనపై జిల్లా కలెక్టర్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదని పేర్కొన్నారు.అయితే వారు వస్తున్నారనే హడావుడి మాత్రం మొదలైందన్నారు.రాయలసీమ ప్రాంతంలో పేదరికం పారద్రోలడానికి కేంద్రం 60 శాతం,రాష్ట్రం 40 శాతం నిధులతో హార్టికల్చర్ హబ్ తెస్తున్నట్లు ప్రకటనలు తప్ప నిజంగా పేదలకు జరిగే ప్రయోజనాలు ఏమీటో స్పష్టం చేయలేదని ఆరోపించారు.సిఎం,కేంద్ర మంత్రితోపాటు అంబానీ వారసుడిగా అనంత్ అంబానీ రాక ఏమీటో ఎవరికి అర్థం కావడం లేదన్నారు.బిజెపి ప్రభుత్వం చేపట్టిన ప్రయివేటీకరణతో అదాని,అంబానీలకు మేలు చేకుర్చడమేనన్నారు.ఆర్థిక వనరులు వున్న అంబానీ కుటుంబం వనరులు దోచుకోవడం తప్ప రైతాంగానికి జరిగే మేలు ఏమీటో ఎవరికి అంతుచిక్కడం లేదన్నారు.దేశంలోనే మొదటిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపైన పెద్ద ఎత్తున అభియోగాలు మోపిన చంద్రబాబు నేడు అయనకే వత్తాసు పలికే స్థితికి వచ్చాడన్నారు.12 సంవత్సరాల బిజెపి పాలనలో జరిగిన ఆర్థిక అవకతవకలు,అన్యాయాలలో కేంద్ర మంత్రిగా నిర్మల సీతారామన్ పాత్ర వుందని ఆరోపించారు. బిజెపి అధికారం చేపట్టి నోట్ల రద్దు చేసిందని,ప్రజలకు ఇచ్చిన ప్రతి ఇంటికి రూ.15 లక్షలు,ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడని ప్రశ్నించారు. దేశాన్ని ఆదాని,అంబానీ కుటుంబాలకు దారదత్తం చేశారని మండిపడ్డారు.ఆంధ్ర రాష్ట్రంలో పేదల రక్తాన్ని పిల్చడానికే భూములను కట్టబెడుతున్నారని ఆరోపించారు.రాబోయే రోజుల్లో దేశంలో ప్రభుత్వం మారడం తథ్యమని అప్పుడు మీరు చేసిన ప్రయివేటీకరణ,ఆర్థిక విధ్వంసంపై విచారణ తప్పదని,అప్పుడు ఈ కేంద్రంలోని బిజెపి పెద్దలు జైలుకు వెళ్ళాడమో,దేశం విడిచి పారిపోవడమో జరుగుతుందని ఆయన వెల్లడించారు.

ప్రజాసీమ

# ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

## అక్టోబర్ 5 లోపు సమస్యలు పరిష్కరించాలని,

## లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త సమ్మెకు పూనుకుంటామని హెచ్చరిక

## ఆంధ్రప్రదేశ్ ఫీల్డ్ అసిస్టెంట్ల జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్ర ఆగ్రహం

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

అమరావతి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక సమస్యలతో బ్రతుకు గడుపుతున్నారు. నేటికి వారికి ఇస్తున్న వేతనం కేవలం రూ.5,745 మాత్రమే కావడంతో కుటుంబాన్ని పోషించడం దుస్సాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఫీల్డ్ అసిస్టెంట్ల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తోంది.గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతూ, ఉపాధి హామీ పథకంలో ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి కీలకమైనదని కమిటీ పేర్కొంది. అయితే, గత రెండేళ్ల కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమ తొలగింపులు పెద్ద ఎత్తున జరిగాయని, దీనితో వారు ఆత్మహత్యలకు పాల్పడుతూ, హత్యలకు గురవుతూ, బలవంతపు రాజీనామాలు చేయిస్తూ నిత్యం అభద్రతతో బ్రతుకులీదుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ సమస్యలు తీరతాయని ఫీల్డ్ అసిస్టెంట్లు భావించారని, కానీ గత ప్రభుత్వంలో జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అక్రమ తొలగింపులు కొనసాగుతున్నాయని కమిటీ ఆరోపించింది. ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరింది.గత రెండేళ్లుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, అధికారులకు పలు దఫాలు విన్నవించినా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని కమిటీ తెలిపింది. ఈ నేపథ్యంలో 2026 అక్టోబర్ 5వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది.



**కమిటీ ప్రధాన డిమాండ్లు:**

ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి.
డివిజన్ స్థాయి లేదా మండల స్థాయి బదిలీలు కల్పించాలి.
అర్హత, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలి.
ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమ తొలగింపులు నివారించి ఉద్యోగ భద్రత కల్పించాలి.
3 సంవత్సరాలు పూర్తిచేసినవారందరికీ ఇవ్వాలి. ఉపాధి సిబ్బందికి వర్తింపజేసిన విధంగా అందరికీ వర్తింపచేయాలి. మ్యాన్ డేస్ విధానం (7500) రద్దు చేయాలి.
విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు అంగవైకల్యం, మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియో రూ.25 లక్షలు చెల్లించాలి. కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.
గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏజెన్సీ అలవెన్స్ కల్పించాలి.
ఎన్ ఎం ఎస్, భువన్ ఇతర యాప్లు, 5 జిబినెట్వర్క్ యాప్లు వాడుతున్న సందర్భంగా కొత్త మొబైల్స్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇవ్వాలి.
క్యాష్లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి.

ఈ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని కమిటీ ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు ఈ కార్యక్రమంలో హరిబాబు. రామకృష్ణ. దుర్గయ్య. వెంకటసుబ్బమ్మ. ప్రేమ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు

# మిట్స్ వర్సిటీని సందర్శించిన లయోలా కళాశాల విద్యార్థులు

## - అధునిక ప్రయోగశాలలు,పరిశోధనా విభాగాలపై అవగాహన






**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీని బుధవారం పులివెందుల లయోలా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు సందర్శించినట్లు మిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు మిట్స్లోని అత్యాధునిక ప్రయోగశాలలు, పరిశోధనా విభాగాలు,సాంకేతిక వసతులను సందర్శించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఆధునిక ప్రయోగశాలలు విద్యార్థులకు పాఠ్యాంశాలకు మించి ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు.పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు ,రియల్ టైమ్ ప్రాజెక్టులు, పరిశోధన ,ప్రోటోటైప్ అభివృద్ధి,స్టార్టప్ ఆలోచనలు మరియు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు ఇలాంటి వసతుల ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.యూనివర్సిటీ పర్యటనలో భాగంగా విద్యార్థులు వివిధ ఆధునిక ల్యాబొరేటరీలు,పరిశోధనా కేంద్రాలు మరియు సాంకేతిక సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తద్వారా పరిశ్రమల్లో చోటుచేసుకుంటున్న నూతన సాంకేతిక మార్పులు,పరిశోధన మరియు అభివృద్ధి (రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్),ప్రాక్టికల్ ఇంజనీరింగ్ విధానాలపై వారికి లోతైన అవగాహన లభించిందన్నారు.అలాగే బీటెక్,ఎంటెక్ వంటి ఉన్నత విద్యా కోర్సుల స్వరూపం,వాటి ద్వారా లభించే అవకాశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం విద్యార్థులకు కలిగిందని తెలిపారు.లయోలా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.బ్రిట్టో మార్టిన్ పాల్ మాట్లాడుతూ,ఇలాంటి యూనివర్సిటీ సందర్శనలు విద్యార్థుల్లో ఉన్నత విద్యపై ఆసక్తిని పెంచడంతోపాటు యూనివర్సిటీ క్యాంపస్ వాతావరణం,విద్యార్థి జీవితం మరియు విద్యా కార్యక్రమాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు దోహదపడతా యన్నారు. పరిశ్రమ–అకాడమీ సంబంధాలు, ప్లేస్మెంట్స్ ,ఇంటర్న్షిప్ అవకాశాలపై అవగాహన పొందడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్ కెరీర్పై స్పష్టమైన ప్రణాళిక రూపొందించు కోవచ్చని తెలిపారు.ప్రాజెక్టులు,ప్రజెంటేషన్లు,బృంద కార్యకలాపాలను పరిశీలించడం ద్వారా కమ్యూనికేషన్,టీమ్వర్క్ వంటి వ్యక్తిగత మరియు వృత్తిపరమైన నైపుణ్యాల ప్రాధాన్యతను కూడా విద్యార్థులు తెలుసుకున్నారని తెలిపారు.యూనివర్సిటీ సందర్శన విద్యార్థుల్లో పరిశ్రమలపై అవగాహనను పెంపొందించడంతోపాటు భవిష్యత్ ఇంజనీరింగ్ విద్య,పరిశోధన మరియు కెరీర్ అభివృద్ధికి దోహదపడుతుందని లయోలా పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్–అడ్మిషన్స్ డాక్టర్ దీపాంకర్ రాయ్,మిట్స్ విభాగాధిపతులు,సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్–అడ్మిషన్స్ డాక్టర్ వి.మారుతీ ప్రసాద్, శ్రీనివాసులు ,రియాజ్ అలీ,ముస్తాఫా,లయోలా పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మహేష్ పదవీ విరమణ

## "ఆరోగ్య శాఖలో సేవ అంటే కత్తిమీద సాము లాంటిది" -- డాక్టర్ శేఖర్



**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తున్న మహేష్ పదవీ విరమణ చేశారు. సుదీర్ఘ సేవలో ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ పొందడం అరుదైన సంఘటనని వక్తలు కొనియాడారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగిగా పదవీ విరమణ అనేది సాధారణ విషయమే. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే విరమణ ఉంటుందని మానసికంగా దృఢంగా ఉండాలి. ప్రతి మనిషికి ఈ అవకాశం రాదు. పదవి రావడం ఒక వరం. ముఖ్యంగా ఆరోగ్య శాఖలో పనిచేయడం అంటే కత్తిమీద సాము లాంటి ప్రక్రియ. అలాంటి పరిస్థితుల్లో కూడా చిన్న మచ్చ కూడా లేకుండా పదవీ విరమణ పొందడం అరుదైన సంఘటన" అని అన్నారు."సూపర్వైజర్గా మహేష్ పుల్లంపేటకు వచ్చినప్పటి నుంచి తన వంతు బాధ్యతతో కూడిన పదవిని చక్కబెట్టారు. డ్యూటీకి వచ్చినప్పుడు తన పని ఎంత చేయాలో, ఎంతవరకు మాట్లాడాలో, ఎంత బాధ్యతగా ఉండాలో ఇలాంటి వ్యక్తులను చూసి నేర్చుకోవాలి" అని డాక్టర్ శేఖర్ కొనియాడారు."మహేష్ డ్యూటీలో జాయిన్ అయినప్పటి నుంచి తన స్వభావం, తన వ్యక్తిత్వం నేను గమనిస్తున్నాను. ఇలాంటి వ్యక్తిత్వం గల వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు" అని ఆయన అన్నారు.పదవీ విరమణతో బాధ్యతలు తొలగిపోవని, తన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆధ్యాత్మికంగా సాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రెసిడెంట్ ఓబులేష్.ఏపీ జి ఈ ఏ .ప్రెసిడెంట్ ఇస్మాయిల్. సీతారామయ్య. బాలకృష్ణ రాజు.డాక్టర్ అశ్విన్ చంద్ర, ఎంపీడీవో శ్రీనివాసులు. ఏవో శ్రీధర్ రెడ్డి సిబ్బంది సుబ్బారెడ్డి, కృష్ణయ్య, ప్రసన్నకుమార్, గౌరీ, లక్ష్మీనారాయణమ్మ, స్వర్ణలత, కళావతి, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన డీఐజి కోయప్రవీణ్

## - పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అక్టోబర్ 2న మదనపల్లెలో సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మరియు ప్రముఖులు పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ పర్యవేక్షించారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డీఎస్పీ బుచ్చిరాజులతో కలిసి కొండామారిపల్లి హెలిప్యాడ్,బీకే పల్లి సభావేదిక ప్రాంతాల్లో బందోబస్తు,రూట్ మ్యాప్ ఏర్పాట్లను ఆయన అనువనువునా పరిశీలించారు.వీఐపీల భద్రతలో ఎలాంటి లోపాలకు తావివ్వకూడదని,సభకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్,పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులను డీఐజీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలీస్,రెవెన్యూ,మున్సిపల్ మరియు ఇతర అనుబంధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బస్సు డ్రైవింగ్..!

## హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కోసం రాజంపేట ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ పరీక్ష

## బస్సు నడిపిన ఎమ్మెల్యే.. హెవీ లైసెన్స్ ఎందుకనే అంశంపై ఆసక్తికర చర్చ

**రాజంపేట (ప్రజా సీమ):**



రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజంపేట ఆర్టీవో కార్యాలయంలో బస్సు నడిపారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు నిర్వహించిన డ్రైవింగ్ పరీక్షలో భాగంగా ఆయన బస్సు నడిపినట్లు తెలిసింది. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ సమక్షంలో ఎమ్మెల్యే డ్రైవింగ్ పరీక్షకు హాజరయ్యారు. సాధారణంగా ప్రజా ప్రతినిధులు రాజకీయ, ప్రజా కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉంటుంటారు. అయితే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కోసం స్వయంగా బస్సు నడపడం రాజంపేటలో ఆసక్తికరంగా మారింది. ఈ విషయం స్థానికంగా, సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇంతకీ ఎమ్మెల్యే హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఎందుకు తీసుకుంటున్నారు? దాని అవసరం ఏమిటి? భవిష్యత్తులో బస్సు నడపాల్సిన ప్రత్యేక సందర్భం ఏదైనా ఉందా? అనే ప్రశ్నలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. అయితే హెవీ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడానికి గల ఎమ్మెల్యే ఉద్దేశం ఏమిటన్నది మాత్రం అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.



# ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు

## - ఎస్జీఎఫ మండల కోఆర్డినేటర్ ఎస్.జయప్రద

**వేంపల్లె ప్రజాసీమ:**

స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్)ఆధ్వర్యంలో మండల స్థాయి వివిధ క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఎస్జీఎఫ్ మండల కోఆర్డినేటర్, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. జయప్రద వెల్లడించారు. బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటైన ఈ క్రీడలను ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్, హెచ్ఎం నాగాంజనేయులు ప్రారంభించారు. మండలంలోని ఆయా పాఠశాలల నుంచి విధ్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, బాడ్మింటన్, యోగా, చెస్ పోటిల్లో ప్రతిభ చూపిన విధ్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటిలకు ఎంపికయ్యారు. విధ్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో మక్కువ చూపి మరింత ఉన్నతంగా రాణించాలని ఎంఇఓలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు శ్రీనివాసులరెడ్డి, రాజశేఖర్, పీడి లు ప్రభావతి, సాంబశివ, విశాల్, రాయుడు, ప్రమీల, రసూల్, పద్మజ, హేమమాలిని తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ప్రజలను మభ్యపెట్టడానికే ముఖ్యమంత్రి పర్యటన

## - మదనపల్లెకి ఇచ్చిన హామీలపై స్పష్టతనివ్వాలి

## - టమోటా పల్ప్ పరిశ్రమలు,ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు మాటేమిటి

## - వైకాపా సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్ సూటిప్రశ్న

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,సిఎం చంద్రబాబునాయుడు మదనపల్లెకు ఇచ్చిన హామీలు నెరవేర్చకనే మరోసారి ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నాడని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు .నాటి ప్రతిపక్ష నేతగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై మదనపల్లె అవెన్యూ రోడ్డు వైయస్సార్సిపి కార్యాలయంలో నిసార్ అహమ్మద్ విలేఖరుల సమావేశంలో ప్రశ్నల వర్షం కురిపించారు.సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.మదనపల్లె ప్రజలు ఆశించిన అభివృద్ధి,ఉపాధి అవకాశాలు కల్పించ లేదని,జగన్మోహన్ రెడ్డి సిఎంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల తీసుకువస్తే దానిని నిర్వీర్యం చేశాడని,నీటి సమస్యల పరిష్కారం అంశాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.అక్టోబర్ 2న మహాత్మ గాంధి జయంతి సాక్షిగా సందర్భంగా మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు.మదనపల్లె పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో నేటి సిఎం చంద్రబాబునాయుడు మదనపల్లె ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ,వాటి అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.పీపీపీ అంటూ రాగాలు తీసిన మదనపల్లె మెడికల్ కళాశాల ఎప్పుడూ ప్రారంభిస్తారని ప్రశ్నించారు .ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్వహించాలని,పేద వైద్య విద్యార్థులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహనీయులు విద్యాభ్యాసం చేసిన మదనపల్లె బీటీ కళాశాల పూర్తి స్థాయి యూనివర్సిటీగా ఎప్పుడూ రూపాంతరం చెందుతుందో ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్ వున్నా ఫలితం శూన్యం,టమోటా పల్ప్ పరిశ్రమలు,ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు జరిగేనా, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలకు దిక్కందా,ఇచ్చిన హామీ మేరకు మదనపల్లె చూట్టూ వున్న టమోటా రైతులకు గిట్టుబాటు కల్పించేది ఎప్పుడూ అని ప్రశ్నించారు.మహానేత,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తిచేశారని గుర్తుచేశారు.కనీసం మీరు చిప్పిలి,గుట్టకిందపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణాలు పూర్తి అయిన చేస్తారా,దీని ద్వారా పూర్తి స్థాయిలో మదనపల్లె ప్రాంతంలోని అన్ని చెరువులకు నీరు అందించాలని సూచించారు



.మదనపల్లె నియోజకవర్గంలో ఎటూ చూసిన భూకబ్జాలు చోటు చేసుకున్నాయని,గద్దల వాలిపోయి నాయకులు భూ కబ్జాచేస్తున్నారని ఆరోపించారు.దీనిపై దృష్టి సారించి,సిట్టింగ్ జడ్జి లేదా సిట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మదనపల్లె చూట్టూ,అవుట్ రింగ్ రోడ్డు కోసం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి.మిథున్ రెడ్డి రూ.20 లక్షల నిధులతో దాదాపు పనులు పూర్తిచేస్తే రెండున్నర సంవత్సరాలలో మీరు ఏమీ చేశారని ప్రశ్నించారు.హార్టికల్చర్ హబ్ తోపాటు రాయలసీమ ప్రాంతంలో విస్తారంగా పండే వేరుశనగ పంటకు ఊతం ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి రాఘవ రెడ్డి,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ ఎన్.ఇర్ఫాన్ ఖాన్,మాజీ కౌన్సిలర్లు ప్రసాద్ బాబు ఈశ్వర్ నాయక్,శ్రీనివాసులు,పాల్ చంద్రశేఖర్, పూజారి చరణ్,యూనస్, మాధవ రెడ్డి,సోషల్ మీడియా కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి,సాంబశివా రెడ్డి, మల్లికార్జున, గ్రానైట్ మహేశ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎన్.నవాజ్ అలీ ఖాన్, బయ్యారెడ్డి, కొత్తపల్లి మహేశ్,షానవాజ్, బొమ్మిశెట్టి మధు,నాగిరెడ్డి ,ఆవుల విశ్వనాథ్, సుబ్రహ్మణ్యం ,షేక్ జబి,నూర్ మొహియుద్దీన్ ఖాన్,క్వాలిటీ నట్స్ తాజ్ బాషా,చెన్న కృష్ణ,రియాజ్,మాలేపాడు చలపతి,ఫిరోజ్,హబీబ్, నాగమణి,షేక్ షమ, బొమ్మిశెట్టి మధు,శంకరానంద స్వామి,అబ్దుల్లా,సాధిక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

## - స్వాస్థ్య ఆసుపత్రి వైద్యులచే వైద్యపరీక్షలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వాస్థ్య ఆసుపత్రి సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో స్వాస్థ్య ఆసుపత్రికి చెందిన డాక్టర్ వేదశ్రీ,జనరల్ ఫిజీషియన్,డా.ముసాదిక్,ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు వైద్యసేవలు అందించారు.విద్యార్థులు,అధ్యాపకులు మరియు సిబ్బందికి సాధారణ ఆరోగ్య సమస్యలు,ఎముకలు మరియు కీళ్లకు సంబంధించిన సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు.అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాలలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతోపాటు,అవసరమైన వారికి ప్రాథమిక వైద్యసలహాలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డా.టి.అమరనాథ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన స్వాస్థ్య హాస్పిటల్స్ వైద్యులు,సిబ్బందికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.




# కృష్ణానది బోర్డు తెలంగాణలో ఉండడం సిగ్గుచేటు

## - ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

కృష్ణానది యాజమాన్య బోర్డు తెలంగాణలో ఉండడం సిగ్గు చేటని ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాల చేతకాని, అసమర్థ ప్రభుత్వాలు అనేందుకు ఒక మచ్చుతునక అని వెల్లడించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కృష్ణానది యాజమాన్య బోర్డు ఆంధ్రప్రదేశ్లో, గోదావరి నది యాజమాన్య బోర్డు తెలంగాణలో ఏర్పాటు చేయాలన్నారు. అయితే రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు దాటిన ఇప్పటికీ ఆ బోర్డు కార్యాలయం తెలంగాణలోని హైదరాబాద్ లో ఉండడం దురదృష్టకర విషయమన్నారు. కృష్ణానదిపై శ్రీశైలం, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ ఉన్నాయన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ లు నిర్మితమై ఉన్నాయని, అలాగే శ్రీశైలం ఆధారంగా తెలంగాణలో ఎస్ఎల్బీసి, కల్వకుర్తి ప్రాజెక్ట్ లు నిర్మించ బడ్డాయన్నారు. ఇవేకాక తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా పాలమూరు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తూ ఉందన్నారు. వీటిని అడ్డుకోవడం, సక్రమ ప్రాజెక్ట్ లకు నీటి సరఫరా చేయడం బోర్డు విధి, బోర్డు తన పనులు సక్రమంగా నిర్వర్తించాలంటే బోర్డు కార్యాలయం శ్రీశైలం రిజర్వాయర్ కు వీలైనంత సమీపంలో ఉండాలన్నారు. బోర్డు కార్యాలయాన్ని తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ కి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని, శ్రీశైలం లేదా కర్నూలు లో ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.




# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## దళారులు లేకుండా పంటల విక్రయానికి రైతు బజార్లు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**పీలేరు ప్రజా సీమ:**

రైతులు పండించిన పంటలను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా విక్రయించుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో రైతు బజార్లను ఏర్పాటు చేస్తున్నామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.రూ.26 లక్షలతో నూతన రైతు బజార్ రూములు ప్రారంభంన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని వారపు సంతలో రూ.26 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు బజార్ రూములను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. మొదటి విడతలో 46 సెంట్ల భూమిని కేటాయించి రైతు బజార్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతుల కోసం 14 రూముల నిర్మాణంరైతు బజార్‌లో 10 ఫార్మర్ రూములు, 4 కమర్షియల్ రూములు కలిపి మొత్తం 14 రూములను నిర్మించినట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రైతు సంక్షేమానికి పలు పథకాలుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రభుత్వమే పంటల బీమా ప్రీమియం చెల్లిస్తోందన్నారు.రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచిత బోర్లు



అందిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో క్వింటాల్‌కు అదనపు బోనస్‌తో పాటు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు.డ్రిప్, స్ప్రింక్లర్లు, సోలార్ పంప్ సెట్లను 80 శాతం నుంచి 100 శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంరైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

# జాగువారిపల్లి ఆశా కార్యకర్త పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పుల్లంపేట మండలం జాగువారిపల్లి సచివాలయ పరిధిలో ఆశా కార్యకర్త పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.ఈ విషయాన్ని డాక్టర్ శేఖర్ తెలియజేస్తూ, ఆశా కార్యకర్తపోస్టుకు అర్హతలను వివరించారు. 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలు అర్హులు. పదవ తరగతి పాసై ఉండాలి. అదే గ్రామంలో నివాసం ఉంటూ అదే గ్రామ వాసిగా ఉండాలి.వితంతువులకు, భర్త నుండి విడిపోయిన మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. తెలుగు చదవడం, రాయడం బాగా వచ్చి ఉండాలని సూచించారు.ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు 07.10.2026 తేదీలోగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో దరఖాస్తు అందజేయాలని తెలిపారు.



# ప్రజావేదిక కార్యక్రమానికి బ్రహ్మాండమైన ఏర్పాట్లు

## - సభావేదికను పరిశీలించిన మంత్రులు,ఎమ్మెల్యేల బృందం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అక్టోబర్ రెండో తేదీన అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో రూ.లక్ష కోట్లతో ఆర్టికల్చర్ హబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనుటకు రానున్న నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏర్పాట్లను నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జోనల్ ఫోర్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు,పీలేరు,పలమనేరు ఎమ్మెల్యేలు కిషోర్ కుమార్ రెడ్డి అమరనాథ్ రెడ్డిల బృందం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలతో కలసి చంద్ర కాలనీ సమీపంలోని బహిరంగ సభ వేదికను, కొండామర్రిపల్లి గ్రామసమీపం లోని హెలిప్యాడ్స్ ప్రాంతాలను పరిశీలించారు.పటిష్టమైన బందోబస్తు నిర్వహించి ముఖ్యనేతల పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు కలిసిక ట్టుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి ఇన్చార్జి జి.శంకర్ యాదవ్, పుంగనూరు ఇన్చార్జి మధుసూదన్ నాయుడు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి



పచ్చిపాల తులసి రామకృష్ణ,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఎస్.ఆర్ షంషీర్,నవీన్ చౌదరి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు ,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),ఎస్.ఎం రఫీ,పఠాన్ ఖాదర్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఎన్నికల్లో గెలిచిన కూటమి అభ్యర్థులు ఎస్‌వీఎస్‌ఎన్ వర్మను మర్యాదపూర్వక కలయిక

**పిఠాపురం (ప్రజా సీమ )**

పిఠాపురం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో స్కూల్ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మను కాకినాడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్మను కలిసి అభినందనలు తెలిపారు.చిత్రాడ గ్రామానికి చెందిన దుల్ల సతీష్, ఎఫ్.కె.పాలెం గ్రామానికి చెందిన మండపాటి సురేఖ, విరవ గ్రామానికి చెందిన రాయవరపు లక్ష్మణరావు, కుక్కులూరి నాగబాబు, ఆకుల రాజు, కోలంక గ్రామానికి చెందిన మెడిబోయిన లోవబాబు, ముంజవరపు పవన్‌కుమార్, విరవాడ గ్రామానికి చెందిన కూరాకుల శ్రీను, పి.దొంతమూరు గ్రామానికి చెందిన రాసంశెట్టు వెంకటలక్ష్మి, పిల్లి చిట్టిబాబు, జల్లూరు గ్రామానికి చెందిన బుర్ర శ్రీను తదితరులు వర్మను కలిసిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో సఖుమళ్ళ గంగాధరరావు, అడ్డగళ్ల శివ, రొంగల శ్రీనివాస్, గీసాల దుర్గాప్రసాద్, రామిరెడ్డి అప్పన్న, సఖుమళ్ళ నాగబాబు, గారపాటి చిన్నబ్బులు, యెలుబండి గంగావెంకటరమణ, కోలా రాజు, కంద శేషగిరి, కంద నాగబాబు, పోకనాటి వీరబాబు, రాజ్యాంగం విష్ణు, బండి సత్యనారాయణ, నడిపల్లి జగ్గన్నదొర, విశ్వనాధుల వీరబాబు, రాయుడు రామకృష్ణ, వీధి రాంబాబు, కడియాల రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# విశ్వంలో నేడు పీజీ ప్రథమ స్నాతకోత్సవ వేడుకలు

## - కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో ప్రథమ అటానమస్ బ్యాచ్ పీజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నేడు అనగా గురువారం ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర రెడ్డి తెలిపారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల అటానమస్ హోదా పొందిన తర్వాత పీజీ విద్యార్థులకు ఇదే మొదటి గ్రాడ్యుయేషన్ వేడుక కావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు.ఎంబీఏ,ఎంసీఏ,ఎం.టెక్ ప్రథమ అటానమస్ బ్యాచ్ విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులతో సహా తప్పనిసరిగా హాజరై డిగ్రీ సర్టిఫికెట్లు స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూఏ అనంతపురం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన రావు విచ్చేసి పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేయనున్నారు.గౌరవ అతిథిగా జేఎన్టీయూఏ ఐసీఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ భానుమూర్తి పాల్గొంటారు.ఈ వేడుకలో విశ్వం గ్రూప్ చైర్మన్ ఎం.ప్రభాకర రెడ్డి,డైరెక్టర్ మిస్ ఎం.నందితా రెడ్డి, ప్రిన్సిపాల్ డా.డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్,డా.బి.సుబ్బా రెడ్డి,పరీక్షల నియంత్రణాధికారి డా.డి.వెంకట శివారెడ్డి,అన్ని విభాగాల హెచ్ఓడీలు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొననున్నారు.




# కొత్తిండ్లు ఉన్నత పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

## - వాసవి క్లబ్ అధ్యక్షులు వివి కృష్ణారావు వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె మండలం,కొత్తఇండ్లు పంచాయతీ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవి క్లబ్ మదనపల్లె ఆధ్వర్యంలో ఆరు సీలింగ్ ఫ్యాన్లను అందజేయడం జరిగిందని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు తెలిపారు.బుధవారం కొత్త ఇండ్లు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అభ్యర్థించిన మేరకు వాసవి క్లబ్ సభ్యులు స్పందించి ఆరు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేయడం జరిగిందని వివి కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమానికి క్లబ్ సభ్యుడు దేవకి మణిధర్ తనవంతు సహాయం చేయగా వాసవి క్లబ్ సభ్యులు సమిష్టిగా రూ.12 వేల విలువైన సీలింగ్ ఫ్యాన్లు ప్రధానోపాధ్యాయురాలు విష్ణుప్రియా రెడ్డికి అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు.వాసవి క్లబ్ సమాజహితం కోసం విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని గుర్తుచేశారు.ఇందుకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే విద్యార్థులు చక్కగా చదువుకుని మంచి భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వీవీ కృష్ణారావు,సెక్రటరీ ఇ.వినయ్ కుమార్,ట్రెజరర్ కోట చంద్రశేఖర్ గుప్తా,పూర్వపు అధ్యక్షులు ఎం నగేష్,ఎంఎస్ ఫణి కుమార్,ఏవి శివప్రసాద్,ఎస్.పులిరాజ్ ఆనంద్,రాచపల్లి రాజేష్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు చిత్తలూరి శ్రీరాములు,క్లబ్ సభ్యులు వై.సంతోష్ కుమార్,జి.చంద్రశేఖర్ గుప్తా లు పాల్గొన్నారు.




# దొమ్మలపాటి నివాసంలో టిడిపి నేతల ఆత్మీయ సమావేశం

## - హాజరైన దామచర్ల సత్య,ఎమ్మెల్యే పులివర్తి నాని

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మాజీ శాసనసభ్యులు దొమ్మలపాటి రమేష్ నివాసంలో బుధవారం ఆత్మీయ సమావేం నిర్వహించారు.ఈ సమావేశానికి జోన్-4 కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిబాబుతో కలిసి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.ఇందులో భాగంగా అక్టోబర్ 2న మదనపల్లెలో జరగనున్న లక్ష కోట్ల హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు భారీగా జన సమీకరణ చేపట్టి,సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణుల్లో పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో దొమ్మలపాటి యశస్వి తేజ,టీడీపీ అన్నమయ్య జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,రాష్ట్ర బోయ కార్పొరేషన్ డైరెక్టర్ మండెం ప్రభాకర్,యువ నాయకులు మార్పూరి వరుణ్,మదనపల్లె రూరల్ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విద్యార్థులు ప్రాతినిధ్యం

## - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్

**వేంపల్లె ప్రజాసీమ :**

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైనట్లు డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ వెల్లడించారు. రాష్ట్ర 13వ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్, మాస్టర్స్ (పురుషులు, మహిళలు) విభాగాల్లో క్లాసిక్, ఎక్విప్డ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు అక్టోబర్ 3, 4 తేదిల్లో ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరులో నిర్వహించనున్నారు. ఎంపికైన 9 మంది విద్యార్థుల్లో ఇ-3 కి చెందిన ముగ్గురు, ఇ-1 కి చెందిన ఒకరు, పి-1 కి చెందిన ఐదుగురు ఉన్నారు. వీరందరూ కడప జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించేందుకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక వీరి కృషి, క్రమశిక్షణ పట్టుదల, అలాగే పవర్ లిఫ్టింగ్ లో చూపుతున్న ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. విద్యార్థులకు కోచ్ బాలగోవిందు తివారి శిక్షణ మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తో పాటు పరిపాలన అధికారి డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఫిజికల్ డైరెక్టర్లు రమణారెడ్డి, బాల ఓబయ్య, షంషాద్ బేగం లు అభినందిస్తూ.. రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి విజయాన్ని సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.




# మొక్కల పెంపకం, పరిశుభ్రతే లక్ష్యం

## - ఎన్ఎస్ఎస్ అధికారి రమేష్ కైలాస్

**వేంపల్లె ప్రజాసీమ:**

మొక్కల పెంపకం, పరిశుభ్రతే లక్ష్యమని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ అధికారి రమేష్ కైలాస్ వెల్లడించారు. బుధవారం ఎన్ఎస్ఎస్ -1 విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. అలాగే స్టూడెంట్ వెల్ఫేర్ జీ. వెంకటేష్ పాల్గొని, విద్యార్థులను ప్రశంసించారు. విధ్యార్థి దశ నుంచే సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని, మొక్కులు పెంపకంతో పాటు వీటి సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకర జీవితాన్ని పొందవచ్చున్నారు.




# మానసిక ఆరోగ్యంపై అవగాహన

## - యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**వేంపల్లె ప్రజాసీమ:**

ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ సివిల్ ఇంజనీరింగ్, ఎన్ఎస్ఎస్ విభాగం-1 సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. బుధవారం నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాన్ని అకాడమీక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్ లు హాజరై పలు దిశా నిర్దేశాలను సూచించారు. విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు అవసరమైన ప్రాణమాయం, యోగాసనాలు, ఆయా పద్ధతులు అవలంబించాలని కోరారు. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమనిశ, దీనికి అణుగుణంగా క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

## -మంథని ఎంపీడీవో శ్రీజ రెడ్డి

## -ఘనంగా దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు

**(ప్రజా సీమ) :**

దివ్యాంగ విద్యార్థులను విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక తదితర అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఎంపీడీవో శ్రీజ రెడ్డి అన్నారు.మంథని పట్టణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారిలో~కరించాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు, విలీన విద్యా ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్, సౌజన్యతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కలకడలో మాజీ సర్పంచ్ విశ్వనాథ్ నాయుడు జన్మదిన వేడుకలు.

**కలకడ ప్రజాసీమ :**

కలకడ మండలానికి చెందిన బాలయ్యగారిపల్లి మాజీ సర్పంచ్, కలకడ టీడీపీ మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలకడ మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విశ్వనాథ్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న విశ్వనాథ్ నాయుడును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారులి .



# పుల్లంపేట మండలంలో ఘనంగా 'అంగన్‌వాడీ ఉత్సవం'

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండలంలో 'అంగన్‌వాడీ ఉత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అనంతంపల్లి, రెడ్డిపల్లి మరియు చాపల హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు చిరు సన్మానం చేశారు.

శ్రీ నరేంద్ర మోదీ గారి 25 సంవత్సరాల సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా టీచర్లకు, కార్యకర్తలకు బిజెపి మండల అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కంబాల శ్రీనివాసులు చిరు సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

వారు మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, గర్భస్థ స్థాయి నుంచి తల్లులకు మంచి పోషకాహారం అందించడమే కాకుండా, పుట్టినప్పటి నుంచి నాలుగు సంవత్సరాల వరకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులకు భారం కాకుండా, ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు పిల్లలను ఆదరిస్తూ, విద్యాబుద్ధులు నేర్పుతూ, మంచి పౌష్టిక ఆహారం అందిస్తూ, వారిని మంచి ఆరోగ్యకర బాలుడిగా తీర్చిదిద్దుతున్న ఒక తల్లిలాగా ఆదరిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో మీరు కూడా ఒక భాగమని, ఇంకా మంచి పనులు చేసి సమాజంలో భాగస్వాములు కావాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.డి.పి.ఒ. రేణుక గారితో పాటు శ్రీలక్ష్మి, లత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అర్హులైన చేనేత కార్మికులకు సేవలో న్యాయం చేస్తాం

## - చేనేత,జౌళిశాఖ ఇంఛార్జి ఏడి శ్రీదేవి స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అర్హులైన చేనేత కార్మికులందరికీ నేతన్న సేవలో పథకం వర్తింపజేస్తామని అన్నమయ్య జిల్లా చేనేత,జౌళిశాఖ ఇంఛార్జి ఏడి శ్రీదేవి పేర్కొన్నారు.నేతన్న సేవలో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా మూడు రోజులుగా నీరుగట్టువారిపల్లిలో ఎంక్వయిరీ చేపట్టారు.నేరుగా చేనేత మగ్గాల వద్దకి వెళ్లి నిజమైన చేనేత కార్మికుల పేర్లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఏడి శ్రీదేవి మాట్లాడుతూ చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేతన్న సేవలో అమలు చేస్తోందన్నారు.ఈ పథకం ద్వారా తొలి విడతలో అర్హులైన లబ్ధిదారులకు రూ.25 వేలు జమ చేయడం జరిగిందన్నారు.ఇంకా చాలామంది అర్హుల నుండి ప్రభుత్వానికి వినతులు వెళ్లడంతో రెండో విడత నేతన్న సేవలో అమలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు.స్థానికంగా స్థిరపడి చేనేత మగ్గం కలిగిన వారిని గుర్తించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు.అనంతరం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం ఓబీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ నేతన్న సేవలో రెండో విడత జాబితా ఎంపిక ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని,ఏడి ఎంతో పారదర్శకంగా ఎంక్వయిరీ చేస్తున్నారని స్పష్టం చేశారు.చేనేత కార్మికులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,అర్హత కలిగిన ప్రతి నేతన్నకు రెండవ విడత నేతన్న సేవలో పథకం ద్వారా రూ.25 వేలు వారి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు,కార్యవర్గ సభ్యులు లక్ష్మిరెడ్డి,శివ,ప్రసాద్,శంకర్,రాజాబాబు,గురుస్వామి పెద్దసంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# బడ్జెట్ 30 కోట్ల లోపు . వసూళ్లు 300 కోట్లకి పైన . ఓటీటీకి మలయాళ మూవీ!

### మలయాళంలో రూపొందిన లవ్ స్టోరీ

### నివిన్ పౌలీ జోడీకట్టిన మమితా బైజు

### 25 కోట్ల బడ్జెట్ లో నిర్మితమైన సినిమా

### 325 కోట్లకి పైగా వసూళ్లు రాబట్టిన కంటెంట్

అక్టోబర్ 2వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో చాలా తక్కువ బడ్జెట్ లో రూపొందడం .. భారీ వసూళ్లను ఖాతాలో వేసుకోవడం మలయాళ సినిమాల విషయంలో జరుగుతూనే ఉంటుంది. క్రితం ఏడాదిలోను .. ఈ ఏడాది ఆరంభంలోను మలయాళంలో చిన్న సినిమాలు వసూళ్ల పరంగా కొత్త రికార్డులను సృష్టించాయి. మలయాళంతో పాటు ఇతర భాషల్లోను ఈ సినిమాలు భారీ విజయాలను నమోదు చేయడం విశేషం. అలాంటి సినిమాల జాబితాలో తాజాగా 'బెత్లెహెం కుటుంబ యూనిట్' సినిమా కనిపిస్తుంది. నివిన్ పౌలి - మమితా బైజు ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, ఆగస్టు 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. టైటిల్ ను మార్చకుండా ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయడం కూడా విశేషంగా చెప్పుకోవచ్చు. అయినా తెలుగు వైపు నుంచి కూడా ఈ సినిమాకి మంచి ఆదరణ లభించింది. దాదాపు 25 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మించారు. అలాంటి ఈ సినిమా 325 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. ఒక చిన్న టౌన్ నేపథ్యంలో నడిచే సింపుల్ లవ్ స్టోరీ ఈ స్థాయి వసూళ్లు రావడం నిజంగా గొప్ప విషయమే



# థియేటర్లలో ఛఠ్ పూజ..

## ప్రసాదాలు పంచుకుంటున్న తమన్నా అభిమానులు!

## 'ది వాన్' సినిమా ప్రదర్శనలో ఛఠ్ పూజ సందడి

### సినిమాలోని 'ఛఠీ మైయా' పాటకు జనం జేజేలు

### సంప్రదాయ వస్త్రాలతో సినిమాకు వస్తున్న బీహారీ మహిళలు



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలుబాలీవుడ్ నటులు సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటించిన 'ది వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లలో ప్రస్తుతం ఒక అరుదైన, ఆసక్తికరమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది. ముఖ్యంగా బీహార్, దాని పరిసర ప్రాంతాల్లోని ప్రేక్షకులు సినిమా హాళ్లను ఛఠ్ పూజ వేడుకలకు వేదికలుగా మార్చేస్తున్నారు. ఈ చిత్రంలో బీహార్ ప్రజల అతిపెద్ద పండుగైన ఛఠ్ పూజ నేపథ్యంలో కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. అంతేకాకుండా, 'బీహార్ కోకిల'గా ప్రసిద్ధి చెందిన దివంగత గాయని శారదా సిన్హా ఆలపించిన సుప్రసిద్ధ 'ఛఠీ మైయా' భక్తిగీతాన్ని ఈ సినిమాలో చేర్చారు. థియేటర్లలో ఈ పాట వస్తున్న సమయంలో ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. ప్రేక్షకులు తమ ఇళ్ల నుంచి 'ఠేకువా' అనే సంప్రదాయ పిండివంటను ప్రసాదంగా తీసుకువచ్చి, ఆ పాట ప్రసారమవుతున్న సమయంలో తోటి ప్రేక్షకులకు పంపిణీ చేస్తున్నారు. కొన్ని థియేటర్లలో ప్రేక్షకులు ఛఠ్ పూజ సమయంలో ధరించే సంప్రదాయ వస్త్రాలతో సినిమా కు హాజరవుతుండటం విశేషం. సినిమా ప్రదర్శనను ఒక పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తూ వారు తమ భక్తిని చాటుకుంటున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# యాంకర్ సుమ కన్నీళ్లు!

టాలీవుడ్‌లో యాంకర్ సుమ కనకాల గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దశాబ్దాలుగా తనదైన యాంకరింగ్ శైలితో ప్రేక్షకులను అలరిస్తున్న సుమ.. సినిమా ఈవెంట్లు, ప్రీ రిలీజ్ వేడుకలు, టీవీ షోలు, ప్రమోషనల్ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఎలాంటి ఈవెంట్ అయినా తన మాటతీరుతో, చురుకైన టైమింగ్‌తో, హాస్యంతో నడిపించగల యాంకర్‌గా సుమకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మాతృభాష తెలుగు కాకపోయినా.. తెలుగుపై పట్టు సాధించి అద్భుతంగా మాట్లాడటం ఆమెకు మరో ప్రత్యేకత. సుమ తన కెరీర్‌ను నటిగా ప్రారంభించారు. పలు సీరియల్స్‌లో నటించిన ఆమె.. 'వేయిపడగలు' సీరియల్‌తో ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత యాంకరింగ్ వైపు అడుగులు వేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. చిన్న సినిమాల నుంచి స్టార్ హీరోల సినిమా వరకు దాదాపు అన్ని రకాల సినిమా ఈవెంట్లకు యాంకరింగ్ చేస్తూ వచ్చారు. టెలివిజన్ షోలతో పాటు సినిమా ప్రమోషన్లలోనూ సుమ పేరు ఒక బ్రాండ్‌గా మారిపోయింది. ఇలాంటి సుదీర్ఘ ప్రయాణం సాగించిన సుమకు తాజాగా స్టార్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి, గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కలిసి ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఈ ప్రత్యేకమైన సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లలో హీరోలు, హీరోయిన్లు లేదా దర్శకుల గురించి ప్రత్యేకంగా ఏవీలు ప్రదర్శిస్తుంటారు. అయితే ఈసారి రాజమౌళి మాత్రం అందుకు భిన్నంగా యాంకర్ సుమ కోసం ప్రత్యేకంగా ఒక ఏవీని సిద్ధం చేయించారు. స్టేజ్‌పైకి వచ్చిన రాజమౌళి.. ప్రీ రిలీజ్ ఈవెంట్లకు అసలైన హీరో సుమ అంటూ ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం సుమ 25 ఏళ్ల యాంకరింగ్ ప్రయాణాన్ని గుర్తు చేస్తూ రూపొందించిన ప్రత్యేక ఏవీని ప్లే చేయించారు. ఈ ఏవీలో సుమ సినీ ప్రయాణంలోని అనేక ఆసక్తికరమైన ఘట్టాలను చూపించారు. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్, ఎస్.ఎస్. రాజమౌళితో ఆమె చేసిన ఇంటర్వ్యూలకు సంబంధించిన పలు సన్నివేశాలను ఇందులో పొందుపరిచారు. 'స్టూడెంట్ నంబర్ 1' సినిమా నుంచి ప్రారంభమైన సుమ ఫిల్మ్ యాంకరింగ్ ప్రయాణానికి సంబంధించిన జ్ఞాపకాలను కూడా ఈ ఏవీలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'బాహుబలి' ప్రమోషన్స్‌తో పాటు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్‌లో సుమ పాల్గొన్న సందర్భాలను కూడా ఇందులో చూపించారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ 'బిగ్‌బాస్ తెలుగు' మొదటి సీజన్‌కు హోస్ట్‌గా వ్యవహరించిన సమయంలో సుమతో జరిగిన సంభాషణలకు సంబంధించిన క్లిప్స్‌ను కూడా ఏవీలో జత చేశారు. ఈ స్పెషల్ ఏవీలో జూనియర్ ఎన్టీఆర్ గతంలో సుమ గురించి చేసిన ఓ ఆసక్తికర కామెంట్ కూడా హైలైట్‌గా నిలిచింది. సుమ సినిమాల్లో నటిస్తే ఎలాంటి పాత్రలు ఎంచుకుంటారనే విషయంపై ఎన్టీఆర్ సరదాగా చేసిన వ్యాఖ్యలను కూడా ఇందులో చూపించారు. దీంతో ఏవీ చూస్తున్న సమయంలో ప్రేక్షకులు, ఈవెంట్‌కు హాజరైన సినీ ప్రముఖులు నవ్వుకున్నారు. అదే సమయంలో సుమతో రాజమౌళి చేసిన పలు ఇంటర్వ్యూలకు సంబంధించిన క్లిప్స్‌ను కూడా ఏవీలో ప్రదర్శించారు. సుమతో రాజమౌళికి ఉన్న సుదీర్ఘ పరిచయం, ఆమె యాంకరింగ్‌పై ఆయన గతంలో వ్యక్తం చేసిన ప్రశంసలను కూడా ఇందులో చూపించడం విశేషం. తన 25 ఏళ్ల ప్రయాణానికి సంబంధించిన అరుదైన జ్ఞాపకాలను ఒక్కసారిగా తెరపై చూసిన సుమ భావోద్వేగానికి గురయ్యారు. ఏవీ పూర్తయ్యే సమయానికి ఆమె కళ్లలో నీళ్లు కనిపించాయి. స్టేజ్‌పైనే ఎమోషనల్ అయ్యారు. తన గురించి ఇంత ప్రత్యేకంగా ఏవీ రూపొందిస్తారని ఊహించలేదని సుమ పేర్కొన్నారు. సాధారణంగా ఇతరుల గురించి ఏవీ ప్లే చేసినప్పుడు వారి గురించి మాట్లాడటం సులభంగా ఉంటుందని, కానీ తన గురించి ఇలాంటి ఏవీ ప్లే చేయడంతో ఏం మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదని సుమ భావోద్వేగంతో చెప్పారు. ఇంత మంచి ఏవీని రూపొందించిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# తారక్‌ను 'జెన్‌జీ ఎన్టీఆర్' అన్న రాఘవేంద్రరావు

### 'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్' వేడుకలో రాఘవేంద్రరావు వ్యాఖ్యలు

### 'జై ఎన్టీఆర్' అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన దర్శకేంద్రుడు

### రాఘవేంద్రరావు మాటలకు చిరునవ్వుతో స్పందించిన తారక్

ఫహద్ ఫాజిల్ హీరోగా నటించిన 'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకులు కె. రాఘవేంద్రరావు చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వ్యాఖ్యలకు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ చిరునవ్వుతో ఇచ్చిన హుందా స్పందన అందరినీ ఆకట్టుకుంటోంది. ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో, శశాంక్ వెన్నెలకంటి దర్శకత్వంలో వస్తున్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్ సినిమా అక్టోబర్ 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన వేడుకకు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తన ప్రసంగాన్ని 'జై ఎన్టీఆర్' అనే నినాదంతో ప్రారంభించి అందరిలో ఉత్సాహం నింపారు. వెంటనే స్పందిస్తూ, "జై ఎన్టీఆర్ అంటే ఇక్కడ కూర్చున్న అబ్బాయి కాదు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు" అని స్పష్టం చేశారు. "ఆయన సీనియర్ ఎన్టీఆర్. ఆయన తనయుడు హరికృష్ణ. ఆయన కుమారుడు ఇక్కడున్న మన జూనియర్ ఎన్టీఆర్. ఈయన జెన్‌జీ ఎన్టీఆర్" అని చమత్కరించారు. రాఘవేంద్రరావు వ్యాఖ్యలకు జూనియర్ ఎన్టీఆర్ వేదికపై చిరునవ్వుతో కనిపించగా, పక్కనే ఉన్న రాజమౌళి కూడా నవ్వారు. ముఖ్యంగా సీనియర్ ఎన్టీఆర్ పేరు ప్రస్తావించినప్పుడు తారక్ చూపిన గౌరవం, ప్రశాంతమైన స్పందనను అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసిస్తున్నారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



# ఒకేసారి మూడు ఓటీటీల్లోకి 'అమీర్ లోగ్'.

స్ట్రీమింగ్ ఎక్కడంటే?। టాలీవుడ్‌లో సరికొత్త ప్రయోగాలతో వస్తున్న చిన్న చిత్రాలు ఓటీటీ ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నాయి. పెద్దగా అంచనాలు లేకుండా, పూర్తిగా నూతన నటీనటులతో తెరకెక్కిన విభిన్నమైన కామెడీ డ్రామా సినిమా 'అమీర్ లోగ్'.

। ఒకేసారి మూడు ఓటీటీల్లోకి 'అమీర్ లోగ్'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే? టాలీవుడ్‌లో సరికొత్త ప్రయోగాలతో వస్తున్న చిన్న చిత్రాలు ఓటీటీ ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నాయి. పెద్దగా అంచనాలు లేకుండా, పూర్తిగా నూతన నటీనటులతో తెరకెక్కిన విభిన్నమైన కామెడీ డ్రామా సినిమా 'అమీర్ లోగ్'. రమణా రెడ్డి సోమ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం గత నెల 21వ తేదీన థియేటర్లలోకి వచ్చి నిశ్శబ్దంగా ప్రేక్షకులను పలకరించింది. అయితే ఆ సమయంలో సరైన ప్రమోషన్స్ లేకపోవడం, అదే సమయంలో రవితేజ 'ఇరుముడి' సినిమా ప్రభావం గట్టిగా ఉండటంతో ఈ చిత్రం థియేట్రికల్ రన్‌లో పెద్దగా బజ్ సృష్టించలేకపోయింది. చాలామంది ప్రేక్షకులకు ఈ సినిమా థియేటర్లలో రిలీజైన సంగతి కూడా తెలియదు. అయితే, ఈ చిన్న సినిమా ఇప్పుడు ఏకకాలంగా మూడు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలోకి అడుగుపెట్టి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఈ చిత్రం 'ఆహా', 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'సన్ నెక్స్ట్' ఓటీటీలలో స్ట్రీమింగ్‌కు అందుబాటులో ఉంది.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma